# సెన్సూ కామన్ సెన్సు

నాగసూరి వేణుగోపాల్
నాగసూరి హంసవర్ధిని



# ఎందుకు చేస్తున్నామబ్బా....!

"ఇదేంటే... మధ్యాహ్నంపూట నిద్రపోతున్నావా ఏంటి... తలుపులు దబదబ బాదినా జవాబు లేదు..." అంటూ పెరటి గుమ్మంవైపు చొరబడి వచ్చింది సునీత.

"అదేంకాదు... చెట్టు మీద పక్షులు విచిత్రంగా అరుస్తుంటే వింటున్నా... అందువల్ల గమనించలేదు" అంది నీరజ సంజాయిషీగా.

"టీ.వీ.లో వచ్చే ఏ దిక్కుమాలిన సీరియల్లోనో మునిగివుంటావనుకున్నా... ఫర్వాలేదు. ప్రకృతిని పరిశీలిస్తున్నావా? మంచిదే!"... అని సునీత చిన్న ప్రసంగం లంకించుకోబోయింది.



అంతలో నీరజ అడ్డుపడి, "నీవు పాలను, నీళ్ళను వేరుచేసినట్టు మాట్లాడతావు కదా... ఇది చెప్పు" అంది.

"హమ్మా... సరే ఏం చేస్తాం... అడుగు. అయితే ఉచితంగా సమాచారం పొందడం భావ్యం కాదు. యూజర్ ఛార్జెస్ ఉంటాయి సుమా... ప్రస్తుతానికి ఓ కప్పు కాఫీ ఇవ్వు... మిగతాది మళ్ళీ చెబుతా" అంటూ సునీత తనే వంటగది వైపు నడిచింది.

# సుముహూర్తం... దుర్ముహూర్తం

"అమృతఘడియలు ... సుమూర్తం..."

అంటూ బోలెడు సమాచారం చదివేస్తున్నాడు సంప్రదాయ దుస్తులలో వున్న టీవీ యాంకరు ప్రతి వుదయం దీన్ని తప్పక చూడటం కామాక్షికి అలవాటు. గతంలో అయితే ఈ సమాచారం వార్తాపత్రికలో చదువుకుని, దాని ప్రకారం తన దినచర్యను అటూ ఇటూ మార్చుకోవడం కూడా చాలా సహజం. ఇలా చేస్తేనే ఎక్కువ లాభదాయకం లేదా



తక్కువ సమస్యలమయం అని ఆవిడ నమ్మిక. ఇలా భక్తి రసం ఉప్పొంగే కార్యక్రమాలతో ఉదయాన్ని ప్రారంభించి, తర్వాత ఇలాంటి భక్తి సమాచారం ఆస్వాదించి, పిమ్మట విలనీ స్త్రీల గృహ హింసతో ప్లావితం అయ్యే సీరియళ్ళు బోలెడు తిలకించి, నేరవార్తలు గగుర్పాటుతో దానిని ముగించడం ఆవిడ అలవాటు.

# అయాచిత సలహాలు

నువ్వెంత చదువుకున్నా, ప్రవీణుడవైనా నీ నిర్ణయం మాత్రం పొరుగింటి వ్యక్తి సలహాలమీద ఆధారపడి వుండటం చూస్తుంటాం.



అర్ధరహితమైన నిర్ణయాలు తీసుకోవడం నిజంగానే ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఎంత అర్ధరహితం మన పోకడ... అంటూ ఆలోచిస్తూ కాస్త ఇబ్బందిగా అటూ ఇటూ సోఫాలో కదిలింది సంధ్య. విసుగ్గా టీవీ ఆన్‌చేసింది రిమోట్‌తో, టీవీలో అత్తగారు గయ్యిమంటూ కోడలిపిల్లపై కేకలు వేస్తోంది. నీ వల్లనే పిల్లలు పుట్టడం లేదు పాపిష్టిదానా! నా కొడుకు బంగారం... మరో ఆర్నెల్లు చూస్తా. లాభం లేకపోతే మరో పెళ్ళి చేస్తా..." అంటూ హూంకరిస్తోంది చాలా దారుణంగా. "ఛీ... ఇలాంటివి చూడ్డం నిజంగా నరకమే.... ఏం చానళ్ళు... ఏం సీరియళ్ళు..." అంటూ సంధ్య టీవిని ఆఫ్ చేసింది.

సరిగ్గా అప్పుడే గృహప్రవేశం చేసింది రాధిక "ఏంటి సంధ్యా, ఎందుకు దిగాలుగా ఉన్నావు? ఏంటి కథ" అని సంధ్యను అడిగింది. సంధ్య జవాబు చెపుతోంది... అంతలో...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sense+Common+Sense**

* * *